క్లుప్తంగా

ఉపాధ్యాయులకు శిక్షణ



మాట్లాడుతున్న శాంతయ్య

తిరుమలగిరి : ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయులందరికీ తిరుమలగిరిలోని మండల వనరుల కేంద్రంలో రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శాంతయ్య మాట్లాడారు. ఉపాధ్యాయులు భాషా నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం ఎంఈఓ బాలు నాయక్, మండల నోడల్ అధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ వేలం

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయం వద్ద పూలు, పండ్లు విక్రయాలు, పచ్చికొబ్బరి చిప్పలు పోగుచేసేందుకు గాను మంగళవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ కె.కుశలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది పాటు పూలు, పండ్లు అమ్ముకునేందుకు రూ.1.50 లక్షలు, పచ్చికొబ్బరి చిప్పలు పోగుచేసేందుకు రూ.1లక్ష డీడీ తీసి వేలంలో పాల్గొనాలని కోరారు.

యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

అర్వపల్లి : టీఎస్ యూటీఎఫ్ జాజిరెడ్డిగూడెం మండల కమిటీని సోమవారం అర్వపల్లిలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కాకి శీనయ్య, ప్రధాన కార్యదర్శిగా నోముల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎన్. వెంకన్న, ఎస్.విజిత, కోశాధికారిగా వి.శేఖర్, కార్యదర్శులుగా సీహెచ్. సోమయ్య, వి.గౌతమి, సీహెచ్. వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ఆడిటర్‌గా జి.నాగయ్య, ఓటు కన్వీనర్‌గా వి. కృష్ణయ్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా స్నేహలత, అకాడమిక్ కన్వీనర్‌గా నర్సయ్య, మహిళా కన్వీనర్‌గా అరుణ, క్రీడా విభాగం కన్వీనర్‌గా జరీన, సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గా రెహనాబేగం, సోషల్ మీడియా కన్వీనర్‌గా అశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను ఎన్నికల అధికారి జి.వెంకటయ్య నిర్వహించారు.

నిధులు మంజూరు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామ పంచాయతీ ఆవాసం మర్రిబావితండా రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకపోయి రాకపోకలకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోడ్డు మరమ్మతుకు ఎమ్మెల్యే సామేల్ రూ.4.80 లక్షలు మంజూరు చేయించినట్లు జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ నిధులతో తాత్కాలికంగా రోడ్డు మరమ్మతు చేయించనున్నట్లు చెప్పారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సామేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి




మాట్లాడుతున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ఎలాంటి సమస్యలు ఉన్నా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, సీసీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్, హిందీ బోధకుల నియామకానికి 26న డెమో

తిరుమలగిరి : అనంతారం ఆదర్శ పాఠశాలలో ఇంగ్లిష్, హిందీ బోధించుటకు అర్హులను డెమో ఇచ్చేందుకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ బోధించేందుకు అభ్యర్థి సంబంధిత సబ్జెక్టులో పీజీతో పాటు బీఈడీ చేసి ఉండాలని తెలిపారు. హిందీ బోధించేందుకు డిగ్రీతోపాటు హెచ్‌పీటీ కోర్సు పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ ప్రతులతో ఈ నెల 26న పాఠశాలలో డెమోకు హాజరుకావాలని కోరారు.

'విత్తనాలు, ఎరువుల' డీలర్ల కమిటీ ఎన్నిక



వేణు యాదవ్

తుంగతుర్తి : సీడ్స్, పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీని తుంగతుర్తిలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నిమ్మల వేణు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బొల్లం సైదులుయాదవ్, గౌరవ అధ్యక్షుడిగా మేనేని మాధవరావు, కోశాధికారిగా ఆకుతోట సోమన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీడ్స్, పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు పూసపల్లి యాదగిరి, బండారు నాగన్న, సామ వెంకటేశ్వర్లు, కొమరయ్య, గణేష్, లింగయ్య, వెంకటేష్, సత్యనారాయణ, బద్రి ఉన్నారు.

'ఆయిల్‌పామ్'పై రైతుల ఆసక్తి

- తుంగతుర్తి మండలంలో 321.26 ఎకరాల్లో సాగు
- అవగాహన కల్పిస్తున్న అధికారులు



తుంగతుర్తిలో సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ పంట

తుంగతుర్తి : ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుండటంతో మండలంలో రైతులు ఆయిల్‌పామ్ తోటల పెంపకానికి ఆసక్తి చూపుతున్నారు. ఏళ్ల తరబడి ఒకే రకమైన పంటలు సాగుచేస్తూ నష్టాల పాలవుతున్న రైతులు కొత్త తరహా పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాయితీపై బిందు సేద్యం పరికరాల సరఫరాతోపాటు మొక్క నాటిన నుంచి పంట కొనుగోలు వరకు అధికారులు భరోసా ఇస్తుండటంతో మండలంలో రైతులు 321.26 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటలను సాగు చేస్తున్నారు. ఇప్పటికే అధికారులు మండలంలోని రైతులను ఖమ్మం, కొత్తగూడెం, అశ్వరావుపేట లాంటి ప్రాంతాలకు తీసుకెళ్లి ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఒక మొక్కకు రూ.193 ఖర్చు అవుతుంది. కానీ ప్రభుత్వం రైతులకు రూ.20కే అందిస్తుంది. అలాగే ఎకరా ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం ఏడాదికి రూ. 4,200 ప్రోత్సాహకంగా అందజేస్తుంది.

ఆయిల్‌పామ్ సాగుతో ఉపయోగాలు..

ఏడాది వయసు ఉన్న ఆయిల్‌పామ్ మొక్కలను రైతులకు ఇస్తారు. మొక్కలు నాటిన నాలుగో ఏడాది నుంచి కాపు మొదలవుతుంది. 30 ఏళ్ల పాటు ఈ పంట దిగుబడి వస్తుంది. మొదటి మూడేళ్లు అంతర్ పంటలుగా కూరగాయలు, వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకోవచ్చు. ఆయిల్‌పామ్ పంటలకు తెగుళ్లు, చీడపురుగులు, కోతుల బెడద ఉండదు. మొదటి సంవత్సరం ఎకరాకు ఆరు టన్నుల దిగుబడి వస్తుంది. అనంతరం ఎకరాకు రెండు టన్నుల దిగుబడి పెరుగుతుంది. ఇలా 30 సంవత్సరాల పాటు పంట దిగుబడి వస్తుంది. ప్రతి 15 నుంచి 20 రోజులకు ఒకసారి పంటను కోసుకోవచ్చు.

రైతులను ప్రోత్సహిస్తున్నాం



రైతులకు ఆయిల్‌పామ్ పంటలపై అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నాం. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుంది. మండలంలో ఇప్పటి వరకు 321.26 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట సాగవుతుంది. రైతులు ఒకే రకమైన పంటలు కాకుండా ఆదాయానిచ్చే పంటలను సాగుచేసుకోవాలి.

- స్రవంతి, ఉద్యానవన శాఖ అధికారిని, తుంగతుర్తి

రెండు ఎకరాల్లో సాగు



ఈ ఏడాది రెండు ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటను సాగు చేస్తున్నాను. గతంలో వరి పంట సాగును ఎక్కువగా చేసేవాళ్లం. ఆశించిన లాభాలు రాక నష్టాలను చూశాం. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తూ ప్రోత్సహిస్తుండటంతో ఆయిల్‌పామ్ పంటల సాగుపై దృష్టి పెట్టాను.

- వగలగాని వీరయ్య, రైతు, కొత్తగూడెం

సైబర్ మోసాలకు అడ్డుకట్టపై అవగాహన



మాట్లాడుతున్న షీ టీమ్ ఎస్‌ఐ నీలిమ

సూర్యాపేటటౌన్ : యువత సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ ఎస్‌ఐ నీలిమ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు షీ టీమ్, సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై పోలీసు కళాబృందంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చదువుకునే విద్యార్థులు, యువతీ యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతా, ఇతర వివరాలు గుర్తు తెలియని వారికి తెలియజేయొద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, మౌనిక, శృతి, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగార్జున, విద్యార్థినులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి : హైదరాబాద్‌లోని పటాన్‌చెరువు జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగే తెలంగాణ రేషన్ డీలర్ల బహిరంగ సభను విజయవంతం చేయాలని రేషన్ డీలర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఓర్సు వెంకన్న కోరారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డీలర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ఆయనతో పాటు రేషన్ డీలర్లు తదితరులు ఉన్నారు.

నూతనకల్ : రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం పటాన్‌చెరువులో నిర్వహిస్తున్న రేషన్ డీలర్ల సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కాసోజు శంకర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో చెప్పినట్లు రూ. 5వేల గౌరవ వేతనం, క్వింటాకు రూ. 300 కమిషన్ ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర బహిరంగ సభకు డీలర్లందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎండీ జహంగీర్, మారగాని మారయ్య, ముప్పాని మమత, మరికంటి సంజీవ, ఇరుగు బుచ్చిమల్లు, గంటా మల్సూర్, అలీపురం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని ధర్నా



సూర్యాపేటలో ధర్నా చేస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల కమిటీ సభ్యులు

సూర్యాపేట : పట్టణంలో డబుల్ బెడ్రూం ఇళ్లకు సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించిన లబ్ధిదారులకు అధికారులు వెంటనే ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఇళ్ల కేటాయింపు విషయమై మూడు నెలల కిందట కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తే ఇంకా కొన్ని ఇళ్ల నిర్మాణాలు మిగిలి ఉన్నాయని, అవి పూర్తయ్యాక పంపిణీ చేస్తామని కలెక్టర్ అన్నారని తెలిపారు. కానీ అధికారులు నేటికీ డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు ఆందోళన చేస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో డబుల్ బెడ్రూం లబ్ధిదారుల కమిటీ అధ్యక్షుడు షేక్ నయీమ్, ఎండీ.రఫీ, రాచకొండ ఉపేందర్, దుబ్బ సైదులు, మెగావత్ రవినాయక్, ఎస్‌కే. నసీర్ బాబా, గుండా వెంకన్న, ఎస్‌కే.ఆశా, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

భానుపురి : సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కుడకుడ గ్రామ శివారు సర్వేనంబర్ 126లోని ప్రభుత్వ భూమి, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనంబర్ 243, 244లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కోరారు. సోమవారం ఈ మేరకు సూర్యాపేట కలెక్టరేట్ ముందు సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి మాట్లాడారు. ఆరు సంవత్సరాల నుంచి నేరేడుచర్లలో 153 మంది, సూర్యాపేటలో 83 మంది పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దాడులు చేయించి కేసులు పెట్టించారని ఆరోపించారు. ఇప్పటికైనా పేదలకు స్థలాలు కేటాయించడంతోపాటు గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నర్సయ్య, పేర్ల నాగయ్య, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగయ్య, పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు లక్ష్మి, పావని, మరియమ్మ, సత్యక్క, రేష్మ, అంజన్న, మోహన్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ కరపత్రాల ఆవిష్కరణ

భానుపురి : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అర్ధ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 30న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే డివిజన్ సభను జయప్రదం చేయాలని సంఘం డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ కోరారు. సోమవారం సూర్యాపేటలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, వరుణ్, శివ కేశవ, అనిల్, ధనుంజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 30న తిరుమలగిరిలో జరిగే మహాసభ కరపత్రాలను సోమవారం అనంతారం మోడల్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.కిరణ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీచరణ్, సతీష్, రాము, సంజయ్, శశాంక్, రాజ్‌కుమార్, ప్రకాష్, మహేష్, లింగన్న, అజయ్ పాల్గొన్నారు.

నూతన లేబర్ కోడ్లను రద్దు చేయాలి



డిపో ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

భానుపురి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని స్టాఫ్- వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. జాతీయ కార్మిక సంఘాల బ్లాక్ డే పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని డిపోలో ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. నూతన చట్టాలు అమల్లోకి వస్తే యాజమాన్యం దయాదాక్షిణ్యాలతో బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో యూనియన్ల అనుమతి లేకపోవడం వల్ల కార్మికుల పక్షాన యాజమాన్యంతో మాట్లాడే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శులు డి .రవి కుమార్, వి.లక్ష్మయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, వెంకన్న, గజ్జి శ్రీను, లింగయ్య, శ్రీధర్, వీరయ్య, జీఎం రావు, అంజయ్య, శ్రీను, శ్రీకంట్లం, కృష్ణ, నర్సయ్య, హంజద్ నాయక్, యాకమ్మ, సావిత్రి, సైదమ్మ, ఉమారాణి, ఎల్లమ్మ, జరీన బేగం, సుజాత, సత్యవతి, కౌసల్య, రేణుక పాల్గొన్నారు.

రూ.కోటి 20లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ట్రాన్స్‌కో ఎస్‌ఈ ఫ్రాంక్లిన్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామం సబ్ స్టేషన్ పరిధిలోని రైతులు లోఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతుండడంతో రూ.కోటి 20లక్షల వ్యయంతో 8ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్‌కో ఎస్‌ఈ ఫ్రాంక్లిన్ తెలిపారు. సోమవారం సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. సబ్‌స్టేషన్ పరిధిలోని అన్నారం బ్రిడ్జి, అన్నారం, నాగులపహాడ్, దోసపహాడ్, నారా యణగూడెం గ్రామాల్లో విద్యుత్ లోఓల్టేజీ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ డీఈ దాలినాయుడు, ట్రాన్స్‌ఫార్మర్ ఏడీఈ ఇందిరారెడ్డి, డీఈ శ్రీనివాసులు, ఏఈ రమేష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజల శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



తుంగతుర్తిలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లిలో..

తుంగతుర్తి : అన్నివర్గాల ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. మండలంలోని రుద్రమదేవి చెరువు సమీపంలో పరిశ్రమ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానంద్, ఎంపీడీఓ శేషుకుమార్, సీడీపీఓ శ్రీజ, డీటీ స్వప్న, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్, రేతినేని శ్రీనివాస్, వెంకన్న, అజయ్, రాంబాబు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ చెప్పారు. అర్వపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం 36మంది లబ్ధిదారులకు రూ.36,04,176 విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. వెలుగుపల్లి సమీపంలోని రుద్రమ్మచెరువు వద్ద ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. అర్వపల్లిలో ఐటీఐ కళాశాలను మంజూరు చేయడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. త్వరలో బీటీ రోడ్డు లేని గ్రామాలకు బీటీ రోడ్లు వేయించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ పవన్‌కుమార్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, శిగ నసీర్ గౌడ్, గిర్ధావర్లు పాటి వెంకట్‌రెడ్డి, పి.ప్రసన్న, నాయకులు బైరబోయిన మహారాజు, నిద్ర సంపత్ నాయుడు, వెంకటస్వామి, పాలెల్లి సురేష్, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో హమాలీ, స్వీపర్లు, దడువాయిలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్కెట్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, కార్మికులకు హెల్త్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాగంటి అనసూయ, మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, నరసింహారెడ్డి, కృష్ణమూర్తి, రాపాక సోమేశ్, మూల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, నిరుపేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం తిరుమలగిరి ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, పాలెపు చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పేరాల వీరేష్, జమ్మిలాల్, జనార్దన్, అశోక్‌రెడ్డి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



వెలుగుపల్లిలో డీటీఎఫ్ సభ్యత్వాలను అందజేస్తున్న ఆ సంఘం నాయకులు

తుంగతుర్తి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డీటీఎఫ్ కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని కొత్తగూడెం, వెలుగుపల్లి, తుంగతుర్తి తదితర ప్రభుత్వ పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే జీఓ నెం.25ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. డీఎస్సీ ఫలితాలు ఇచ్చి ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిద్దిక్ పాషా, మిర్యాల మధు, మడిపెద్ది వెంకన్న, మండల బాధ్యులు నవీన్, ప్రసాద్, హకీమ్, కోటయ్య, వెంకటమల్లు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వీఆర్‌ఏలు

ఆత్మకూర్ (ఎస్) : గత ప్రభుత్వం వీఆర్‌ఏల సర్దుబాటులో ప్రమోషన్ పొందిన 55 నుంచి 61 ఏళ్ల వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ పలువురు సోమవారం తహసీల్దార్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. వీఆర్‌ఏల సర్దుబాటు కోసం ఇచ్చిన జీఓ 81, 85, 98 కారణంగా ప్రమోషన్ పొందిన 55 నుంచి 61 ఏళ్ల వయస్సు గల 2500 మంది వీఆర్‌ఏలకు అన్యాయం జరుగుతోందన్నారు. తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి ప్రయోజనం లేకుండానే పదవీ విరమణ పొందడంతో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి వారిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

ఎంపీడీఓలకు పంచాయతీ కార్యదర్శుల వినతి



చివ్వెంల : ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు



పెన్‌పహాడ్‌లో..

చివ్వెంల : గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు లేక ఇబ్బందులు పడుతున్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కాకపోవడంతో గ్రామాల్లో కార్య నిర్వహణ భారంగా మారిందని తెలిపారు. మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు, ట్రాక్టర్ల ఈఎంఐలు, సీసీ చార్జీలు చెల్లించలేకపోతున్నామని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రాంటు రిలీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెన్‌పహాడ్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీఓ వెంకటేశ్వరరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కాకపోవడంతో గ్రామ పంచాయతీల నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శులపై పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లాగిన్ సమస్యతో ఇబ్బందులు

నాగారం : విశ్వకర్మ యోజనకు సంబంధించి లబ్ధిదారుల లాగిన్ సమస్యను పరిష్కరించి ఇబ్బందులు తొలగించాలని ఫణిగిరి గ్రామానికి చెందిన పలువురు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. తమ గ్రామం నుంచి దాదాపు వంద మంది వరకు విశ్వకర్మ యోజనకు దరఖాస్తులు చేసుకున్నామని తెలిపారు. అయితే రిజిస్ట్రేషన్ లాగిన్ సమస్య తలెత్తడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే లాగిన్ అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ నాగు వెంకన్న, సరస్వతి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

నీటి సరఫరా పునరుద్ధరణ

అర్వపల్లి : మిషన్ భగీరథ నీటి సరఫరాను ఎట్టకేలకు పునరుద్ధరించారు. వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సాక్షిలో సోమవారం 'భగీరథ' నీళ్లు రాక ఇబ్బందులు అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నూతనకల్ మండలం చిల్పకుంట్లలోని ప్లాంట్ నుంచి నీటిని ఈ ప్రాంతానికి వదిలారు. వివిధ కారణాలతో నీటి సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడిందని, ఇక నుంచి ఏ ఇబ్బంది లేకుండా నీటిని సరఫరా చేస్తామని మిషన్ భగీరథ మండల ఏఈ అశోక్ తెలిపారు.

సీసీఐ కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం తగదు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోలుకు సీసీఐ కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం చేయొద్దని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే పత్తి దిగుబడి వచ్చిన రైతులు పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. సీసీఐ కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరలకు పంటను విక్రయించి నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి, పత్తికి రూ.10వేలు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. ఆయనతోపాటు సీపీఎం నాయకులు గుడపూడి వెంకటేశ్వర్లు, రాములు, సైదులు, బయ్యన్న, అంజయ్య, భిక్షం, సోమయ్య, పద్మ, స్వరూప, పలువురు నాయకులు, తదితరులు ఉన్నారు.

కంటి వైద్యశిబిరం

సూర్యాపేట : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద లయన్స్ కంటి ఆస్పత్రి సూర్యాపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ శిబిరం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలగాని బాలుగౌడ్, గండూరి రమేష్, గాజుల రాంబాయి, వల్దాస్ రెబల్ శీను, లయన్స్ క్లబ్ కోశాధికారి చిలుముల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్వోత్తంరెడ్డి